క్లుప్తంగా

నేడు ఓనం పండుగ

కాజీపేట రూరల్: కాజీపేట ఎస్‌బీహెచ్ కాలనీలోని కిండర్ ల్యాండ్ స్కూల్ ప్రాంగణంలో ఆదివారం ఓనం పండుగను నిర్వహించనున్నట్లు కేరళ సమాజం ఫెస్టివల్ నిర్వాహకులు టిడి.జోష్, సత్యానంద్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరగనున్న వేడుకలకు నగరంలోని కేరళ సమాజ సభ్యులు, కేరళకు చెందిన వారు, ఉద్యోగులు పాల్గొంటారని తెలిపారు.

శ్వేతార్కుడికి తేనెతో అభిషేకం



కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాలను భక్తులు శనివారం జరుపుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తెచ్చిన 108 లీటర్ల తేనెతో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకటేశ్వర్లు శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి అర్చకులు అభిషేకం నిర్వహించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు రాధాకృష్ణశర్మ.. భక్తుల గోత్రనామాలతో గణపతి హోమం జరిపించారు. సిద్ధి బుద్ధి సమేత గణనాథుడి ఉత్సవ విగ్రహాలను పట్టణంలోని పురవీధుల్లో డప్పు వాయిద్యాల మధ్య ఊరేగించారు. పూజలో సాయికృష్ణశర్మ, ఆలయ మేనేజర్ రవి, పీఆర్వో మణిదీప్, శనిగరపు రాజమోహన్, దేవులపల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ సోమిడి శివారులోని రేణుక ఎల్లమ్మ తల్లిని భక్తులు శనివారం ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు శంకర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పసుపు, కుంకుమలు కలిపిన నది జలాలతో అభిషేకం జరిపించారు. రంగురంగుల చీరెలతో అమ్మవారి మూల విరాట్‌ను సుందరంగా అలంకరించారు.

'టీ - మా' ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్యామల గణేశ్




వరంగల్: తెలంగాణ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్(టీ - ఎంఏఏ) ఆర్గనైజింగ్ సెక్రటరీగా వరంగల్‌కు చెందిన శ్యామల గణేశ్ నియమితులయ్యారు. ఈమేరకు ఆయనకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ శనివారం నియామక పత్రం అందజేసి అభినందనలు తెలిపారు. వరంగల్ కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన శ్యామల గణేష్ నిర్మాతగా, నటుడిగా మూడు దశాబ్దాలుగా సినిమా రంగంలో పనిచేస్తున్నారు. గణేష్‌కు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

కోడం శ్రీధర్‌కు బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు



ఖిలా వరంగల్: ఆల్ ఇండియా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ న్యూఢిల్లీ, డిజిటల్ శాటిలైట్ స్కూల్స్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల ప్రకటించిన బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డును కరీమాబాద్ న్యూ కౌటిల్యాస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ కోడం శ్రీధర్ అందుకున్నారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో ట్రస్మా చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాజసింహ గౌడ్ నుంచి శ్రీధర్ మెమొంటో, ప్రశంసపత్రం అందుకున్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్



రామన్నపేట: వరంగల్ ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అబ్బాస్ ఫంక్షన్‌హాల్ సమీపంలోని బాబా రియల్ ఎస్టేట్ కార్యాలయంలో పేకాటడుతున్న ఆరుగురిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.31,860 నగదు, ఆరు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ వివరించారు. అరెస్టయిన వారిలో మండిబజార్‌కు చెందిన అబ్దుల్‌మోయిజ్, సయ్యద్ అబిద్, కాకతీయ కాలనీకిచెందిన సయ్యద్ వాహిద్, షేక్ నలాయిబాయ్, గిర్మాజీపేటకు చెందిన మున్నా, సయ్యద్ జావేద్ ఉన్నారు.

పూజలు, అన్నదానాలు



మామునూరు: కుంకుమ పూజలో మహిళలు



హనుమకొండ ప్రశాంత్‌నగర్ ఫేజ్ -3లో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

గణపతి నవరాత్రి వేడుకలను నగర వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా శనివారం మండపాల వద్ద కుంకుమపూజ నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానాలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



వరంగల్ 14వ డివిజన్ మధురానగర్ కాలనీలో..



గణేశ్‌నగర్‌లో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



హసన్‌పర్తి: గాంధీనగర్‌లో..



హనుమకొండలోని ప్రతాపరుద్రకాలనీలో..



వడ్డేపల్లి టీచర్స్ కాలనీలో..



హనుమకొండ బస్‌స్టేషన్ వద్ద



కృష్ణాకాలనీలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



దేశాయిపేట: శ్రీనివాసకాలనీలో..



హనుమకొండ గోకుల్ గజానన మండలి ఆధ్వర్యంలో..



వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద..



శంభునిపేట గణేశ్‌నగర్‌లో..

ప్రతిపక్ష నేతలతో రాష్ట్ర ప్రతిష్టకు భంగం

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే నాయిని

హన్మకొండ: రాష్ట్ర ప్రతిష్ఠకు భంగం కలిగేలా ప్రతిపక్ష పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో సమస్యలేమీ లేక ప్రతిపక్ష పార్టీలు పిచ్చి చేష్టలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. శనివారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని హనుమకొండ మండలానికి చెందిన 265 మందికి రూ.2,65,30,740 కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం



కాజీపేట రూరల్: ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

ఖిలా వరంగల్: వరంగల్ రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో హిందీ అధ్యాపకురాలు మైదం రూపారాణి ఆధ్వర్యంలో జాతీయ హిందీ భాషా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ డి.సంపత్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు హిందీ భాషపై పట్టు సాధించాలని, నైపుణ్యాలు పెంపొందించుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

గ్యాబ్రియల్ స్కూల్‌లో హిందీ దివస్

కాజీపేట రూరల్: కాజీపేట సెయింట్ గాబ్రియల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం హిందీ దివస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బ్రదర్ ఆంటోని పాలిశెట్టి, వైస్ ప్రిన్సిపాల్ స్లీవారెడ్డి మాట్లాడుతూ హిందీ భాషా ప్రాధాన్యత, హిందీ నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను వారు వివరించారు. అనంతరం హిందీ ప్రత్యేకతను చాటుతూ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్కూల్ అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ రఘునాథ్, హిందీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళా ప్రదర్శనకు ఉచిత అనుమతి ఇవ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న సమాఖ్య సభ్యులు



సన్మానిస్తున్న క్రికెట్ సంఘం బాధ్యులు

హన్మకొండ కల్చరల్: కాళోజీ కళాక్షేత్రంలో నాటకానికి అవసరమైన ప్రాపర్టీస్, కళా ప్రదర్శనకు ఉచిత అనుమతి, రిహార్సల్స్‌కు సంబంధించిన సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య సభ్యులు కోరారు. ఈమేరకు కుడా చైర్మన్ ఇనగాల వెంక్రటామిరెడ్డిని హనుమకొండలోని కుడా కార్యాలయంలో శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షులు ఆకుల సదానందం, గూడూరి బాలాజీ, కాకతీయ నాటక పరిషత్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఓడపల్లి చక్రపాణి, కార్యదర్శి రవీందర్‌రావు, సీత వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి రమేష్, కోశాధికారి వనపర్తి రాజేంద్రప్రసాద్, చొక్కం శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రికెట్ అభివృద్ధికి సహకరించండి

వరంగల్ స్పోర్ట్స్: క్రికెట్ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదిగేలా అవసరమైన సదుపాయాలు కల్పించి గ్రామీణ, పట్టణ క్రికెట్ అభివృద్ధికి సహకరించాలని జిల్లా క్రికెట్ సంఘం బాధ్యులు కోరారు. ఈమేరకు గతంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించిన కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డిని హనుమకొండలోని ఆయన నివాసంలో శనివారం మర్యాద పూర్వకంగా విజ్ఞప్తి చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఆడేందుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో వరంగల్ క్రికెట్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి మార్నేని ఉదయభానురావు, సీనియర్ క్రీడాకారులు బండారి ప్రభాకర్, మట్టెడ కుమార్, మహ్మద్ అఫ్జల్ ఉన్నారు.

పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

కాజీపేట అర్బన్: ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను కడిపికొండ గ్రామంలో గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు కట్కూరి రమేష్ ఆధ్వర్యంలో శనివారం దహనం చేశారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 38 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్‌ఎస్‌లో చేర్చుకున్నప్పుడు ఎందుకు ఇలాంటి వ్యాఖ్యాలు చేయలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్మెట్ట వెంకటరమణా గౌడ్, రాజారపు స్వామి, జక్కుల సదానందం, ఆకారపు శివాజీ, సతీష్‌రెడ్డి, రాము, రమేష్ పాల్గొన్నారు.

రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దు

కాజీపేట: రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని బీఆర్‌ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు నీరటి రజని హెచ్చరించారు. కాజీపేట మీడియా పాయింట్ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టే ప్రయత్నాలకు స్వస్తి చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వస్కుల నాగరాజు, ఎడబోయిన ప్రభాకర్, కూర్ల మోహన్, సట్ల సదానందం, గుర్రం జ్యోతి, శ్రీనివాస్, దండిగం సదానందం, వెంకటయ్య, సాంబరాజు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ తైక్వాండో పోటీల్లో శశాంక్‌కు కాంస్యం



వరంగల్ స్పోర్ట్స్: ఈనెల 10 నుంచి 13వ తేదీ వరకు తమిళనాడులోని శివగంగాయి జిల్లా కారికుడిలో జరిగిన సీబీఎస్‌ఈ సౌత్‌జోన్ తైక్వాండో పోటీల్లో అండర్ -14 బాలుర విభాగంలో పాల్గొని గుజ్జేటి శశాంక్ కాంస్య పతకం సాధించాడు. హనుమకొండలోని సెయింట్ పీటర్స్ పబ్లిక్ స్కూల్ 8వ తరగతి చదువుతున్న శశాంక్.. కోచ్ వావిలాల నరసింహ వద్ద శిక్షణ పొందుతున్నాడు. ఈ సందర్భంగా శశాంక్‌ను సాయ్ కోచ్ విఠల్, సీబీఎస్‌ఈ పర్యవేక్షకులు దురై, తదితరులు అభినందించారు.

వినాయక నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన



బెస్తం చెరువు వద్ద మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్



హసన్‌పర్తి: బైండోవర్ చేస్తున్న సీఐ

ఖిలా వరంగల్: వరంగల్ 43వ డివిజన్‌లోని బెస్తం చెరువు వద్ద మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. శనివారం సాయంత్రం ఎస్సైలు కృష్ణవేణి, శ్రీకాంత్‌తో కలిసి బెస్తం చెరువును మామునూరు ఇన్‌స్పెక్టర్ రవికుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పలు కాలనీల ప్రతినిధులను ఇన్‌స్పెక్టర్ కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో 21 కాలనీల అధ్యక్షుడు కర్నె రవీందర్, శ్రీనివాస్ గుప్తా, సుభాష్‌రావు, శ్రీధర్ పాల్గొన్నారు.

డీజేలు అద్దెకు ఇస్తే చర్యలు

హసన్‌పర్తి: గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకుని డీజేలు అద్దెకు ఇచ్చినట్లయితే చట్టరీత్యా చర్యలు తప్పవని నిర్వాహకులను ఇన్‌స్పెక్టర్ చేరాలు హెచ్చరించారు. డీజే నిర్వాహకులకు శనివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలు నిర్వహించాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. అనంతరం డీజే నిర్వాహకులకు తహసీల్దార్ చల్లా ప్రసాద్ ఎదుట బైండోవర్ చేశారు. కార్యక్రమంలో ఎస్సై దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

చెరువుల వద్ద భద్రత ఏర్పాట్లు చేయాలి

వరంగల్: గ్రేటర్ వరంగల్ పరిధిలోని కాజీపేట, హనుమకొండ, వరంగల్ ప్రాంతాల్లోని నిమజ్జనం జరిగే ముఖ్యమైన చెరువులు వద్ద స్కౌట్స్, హోంగార్డ్స్, పోలీస్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేసి శాంతి భద్రతలకు భంగం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని చెరువుల పరిరక్షణ సొసైటీ అధ్యక్షుడు పెరుమాళ్ల లక్ష్మణ్ కోరారు. కాశిబుగ్గలో శనివారం జరిగిన సొసైటీ అత్యవసర కార్యవర్గ సమావేశంలో సిలివేరు నగేష్, పోతన వెంకటేశ్వర్లు, జన్ను థామస్, బత్తుల మల్లికార్జున్, బిర్రు నిరంజన్, భాస్కుల హరినారాయణ పాల్గొన్నారు.


రైల్వే డీజిల్ లోకోషెడ్‌లో ఇంజనీర్స్ డే



వెంకటకుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే డీజిల్ లోకోషెడ్‌లో శనివారం ఇంజనీర్స్ డేను నిర్వహించారు. రైల్వే మజ్దూర్ యనియన్ డీజిల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో డీజిల్ లోకోషెడ్ సీనియర్ డీఎంఈ వెంకటకుమార్, రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ జోనల్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్ హాజరయ్యారు. షెడ్‌లో పనిచేస్తున్న రైల్వే ఇంజనీర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైల్వే డీఎంఈ అంకిత్ ఖడ్గే, ఏడీఎంఈ -2 నాగరాజశేఖర్, ఏసీఎంటీ రవీంద్రకుమార్, ఏఎంఎం రాజేష్, డీజిల్ బ్రాంచ్ సెక్రటరీ పాక వేద ప్రకాష్, చైర్మన్ ఎస్.కె.జానిమియా, ట్రెజరర్ గిరిమిట్ల రాజేశ్వర్, తిరుపతి, నరేష్‌యాదవ్, భాస్కర్‌రెడ్డి, యాదగిరి, శివ, ఎల్‌ఎఫ్, ఈఎఫ్, ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం, ప్రశాంతత



పరిచయం చేసుకుంటున్న రమేష్‌రావు

కాశిబుగ్గ: క్రీడలతో మానసిక ఉల్లాసం, ప్రశాంతత కలుగుతుందని ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్‌రావు అన్నారు. ఓసిటీ స్టేడియంలో వడుప్సా (ట్రస్మా) వరంగల్ డివిజన్ కరస్పాండెంట్ల ఆటల పోటీలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఒత్తిడితో కూడుకున్న విధులు నిర్వహిస్తున్న కరస్పాండెంట్లకు క్రీడలు ఎంతో ఆనందాన్నిస్తాయన్నారు. అనంతరం వారు చెస్, క్యారమ్, క్రికెట్ ఆటలు ఆడారు. వడుప్సా జోన్ స్పోర్ట్స్ కన్వీనర్ ఖలీల్, ట్రస్మా సలహాదారులు కొమ్మినేని భూపాలరావు, డివిజన్ అధ్యక్షుడు బొల్లం కనకయ్య, జన్ను విలియం, బాలవారి సుధీర్, పంచకం నర్సయ్య, పలు జిల్లాల బాధ్యులు, పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

వెల్‌నెస్ సెంటర్‌లో వైద్యులను నియమించాలి

కాజీపేట: ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు సరైన వైద్య సేవలు అందించడం కోసం ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్‌లో నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. కాజీపేటలో అసోసియేషన్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేశం, ఆంజనేయులు, మేరీ, రఘుపతి రావు, సారంగపాణి, కొమురయ్య, ఆనందం, రజాకర్ పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి

హసన్‌పర్తి: క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి అన్నారు. కిట్స్ ఇండోర్ స్టేడియంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం చేకూరుతోందన్నారు. బీటెక్ ప్రోగ్రాం ఇంజనీరింగ్ పాఠ్యాంశంలో గేమ్స్ క్రెడిట్ కోర్సును ప్రవేశపెట్టినట్లు చెప్పారు. కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన డబ్ల్యూడీటీటీఏ అధ్యక్షుడు ఆకారపు హరీష్ మాట్లాడుతూ ప్రతి ఏడాది టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో నేత్ర వైద్య నిపుణురాలు సుష్మిత, బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పింగిలి రమేష్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ అజ్మీరా జైసింగ్, సునీల్‌కుమార్, కె.వెంకటస్వామి, ఎస్.మహేష్, పీఆర్వో డాక్టర్ ప్రభాకరాచారి తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యంతో ఓజోన్ పొరకు దెబ్బ

హసన్‌పర్తి: వాతావరణ కాలుష్యంతో ఓజోన్ పొర దెబ్బతింటోందని ప్రధానోపాధ్యాయుడు ఆకుతోట రాంబాబు అన్నారు. అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవాన్ని హసన్‌పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓజోన్ పొర పరిరక్షణ ఆవశ్యకతపై కరపత్రాలను విడుదల చేశారు. విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

టీపీసీసీ అధ్యక్షుడికి సన్మానం



హన్మకొండ: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను ఏఐసీసీ నేషనల్ జాయింట్ కోఆర్డినేటర్ ఉల్లెంగల యాదగిరి సన్మానించారు. హైదరాబాద్‌లో మహేష్‌కుమార్ గౌడ్‌ను శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. కార్యవర్గ విస్తరణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సమాన అవకాశాలు కల్పించాలని కోరారు.

గీత కార్మికులకు పింఛన్ మంజూరు చేయాలి

కాజీపేట: ఉమ్మడి వరంగల్ జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న గీత కార్మికుల పింఛన్ దరఖాస్తులను వెంటనే పరిశీలించి తగు న్యాయం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొని సాంబయ్య గౌడ్ డిమాండ్ చేశారు. కాజీపేట 61వ డివిజన్ చైతన్యపురి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన సంఘం విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడేళ్లుగా పింఛన్ల కోసం గీత కార్మికులు సంబంధిత కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు దృష్టి సారించి గీత కార్మికులకు పింఛన్లు మంజూరు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, బుంగని రాజేంద్ర ప్రసాద్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

కాశిబుగ్గ: పట్టుదల, ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు ముందుకు సాగాలని ప్రముఖ మానసిక వేత్త దిలీప్‌కుమార్ సూచించారు. కాశిబుగ్గ వివేకానంద కాలనీలోని బాలజ్యోతి హైస్కూల్‌లో విద్యార్థులకు మానసిక వికాసంపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పాన్నోజు చక్రపాణి, ప్రిన్సిపాల్ పాన్నోజు దేవిక, మోతె చిరంజీవి, వెంకటేశ్వర్లు, సతీష్, నాజియా, అన్నుమ్, వీణ, స్వాతి పాల్గొన్నారు.

'ప్రోగ్రెస్'లో ఫ్రూట్స్ డే వేడుకలు

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ రెడ్డికాలనీలోని ప్రోగ్రెస్ హైస్కూల్‌లో శనివారం ప్రీప్రైమరీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఫ్రూట్స్ అండ్ వెజిటేబుల్స్ డే వేడుకలను నిర్వహించారు. పండ్లు, కూరగాయల వలన కలిగే ప్రయోజనాలపై చిన్నారుకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మల్లాడి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పండ్లు, కూరగాయల ప్రయోజనాలతో పాటు చిన్నారుల్లో ఐక్యత పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివరించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఆశిష్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు, ప్రైమరీ ఇన్‌చార్జ్ ప్రశాంతి, ఉపాధ్యాయులు వాణి, కవిత పాల్గొన్నారు.

రెండో రోజు ఆకట్టుకున్న 'బైబిల్' ప్రదర్శన

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ పెద్దమ్మగడ్డ సమీపంలోని ఏఆర్‌ఆర్ కన్వెన్షన్ హాల్‌లో యెహోవా సాక్షుల 'మంచివార్త ప్రకటించండి' బైబిల్ ఆధారిత వీడియో ప్రదర్శన కార్యక్రమం రెండో రోజు శనివారం కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో కుటుంబ సమేతంగా హాజరై ప్రదర్శనను వీక్షించారు. 'మంచి వార్త ప్రకటించండి.. మంచి వార్తతో చెడ్డవారిని తిప్పి కొట్టండి' అనే అంశంపై వీడియోను ప్రదర్శించారు. ఈ సందర్భంగా యెహోవా సాక్షుల స్థానిక ప్రతినిధి జి.సంజయ్ ప్రసంగిస్తూ సరైన విద్య ఎంపిక, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపు, వినయం, వివేచన అణకువ వంటి మంచి లక్షణాలు మెరుగుపరుచుకోవడానికి బైబిల్ సూత్రాలు ఎలా దోహదపడతాయో వివరించారు.

నిత్యావసర సరుకుల అందజేత



విద్యారణ్యపురి: హనుమకొండ నక్కలగుట్టలోని వివేకానంద పాఠశాల విద్యార్థులు తమ ఇళ్ల నుంచి సుమారు రూ.70 వేల విలువగల నిత్యావసర సరుకులు తీసుకొచ్చి హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని మానసిక దివ్యాంగులకు శనివారం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పాక వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాక పద్మ, అనిత, వికాస్, షబానుభాను, స్వర్ణకుమారి, రాజు, రవళి, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కులగణనపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

వరంగల్: బీసీ కులగణనపై రాష్ట్ర హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం కాలయాపన చేయకుండా సత్వరమే సమగ్ర కుల గణన చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. బీసీ కులాలతో పాటు అన్ని కులాల జనాభా లెక్కలను సమగ్రంగా తేల్చాలన్నారు. తద్వారానే సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా అన్యాయానికి గురైన వెనుకబడిన కులాలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు.